క్లుప్తంగా

పాలకోడేరు ఎంఈఓ-2గా శ్రీమన్నారాయణ



ఎంఈఓ-2గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమన్నారాయణ

పాలకోడేరు: మండల విద్యాశాఖ అధికారి-2గా వీరవాసరం మండల ఎంఈఓ-2గా పనిచేస్తున్న ఎం శ్రీమన్నారాయణ సోమవారం ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సుధారాణి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడంతో ఈ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణను యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెన్మత్స విజయరామరాజు, రమణరాజు, రామకృష్ణ ప్రసాద్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

తుపాను బాధితులకు అండగా జగన్



చెరుకువాడలో బాధితులకు రైస్ పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, సర్పంచ్

ఉండి: మండలంలోని చెరుకువాడ యనాదుల కాలనీకి చెందిన సుమారు 30 మంది తుపాను బాధితులకు సోమవారం గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కష్టం వస్తే ముందుండేది సీఎం జగన్ మాత్రమేనని అన్నారు. బాధితులకు 25 కేజీలు బియ్యం, ఉల్లిపాయలు, బంగాళ దుంపలు, కందిపప్పు, వంటనూనె కేజీ చొప్పున పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, సర్పంచ్ కొండవేటి సాంబశివరావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కొండవేటి సత్యనారాయణ(సత్తిబాబు), క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్రపాటి అనిత, ఎంపీటీసీ చిగురుపాటి కృష్టాఫర్, బందెల ప్రమీల, బొడ్డు నాగన్న, కొండవీటి బాబూరావు, సీఎస్ డీటీ కార్యదర్శి కె.గోపాలకృష్ణ, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువల అభివృద్ధికి చర్యలు



మొగదిండి మురుగు కాలువ ప్రక్షాళన పనులు పరిశీలిస్తున్న పీవీఎల్

కాళ్ల: మురుగు కాలువల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలంలోని మొగదిండి మురుగు కాలవ అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మొగదిండి ప్రక్షాళన పనులు చేపట్టారని తెలిపారు. దీనిని ఎల్లో మీడియా చెడుగా ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మొగదిండిని టీడీపీ హయాంలో నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని వివరించారు. మొగదండి ప్రక్షాళన వల్ల చుట్టుపక్కల గ్రామాల్లో రైతులకు ముంపు కష్టాలు తీరుతాయన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పర్యటించి ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇస్తున్నామని చెప్పారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



బాక్సులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

పాలకోడేరు: మండలంలోని కొరుకొల్లు మెయిన్ ప్రాథమిక పాఠశాల వద్ద భవిత సెంటర్‌లో సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు ఆటల పోటీలు ఏర్పాటుచేశారు. 60 మంది విద్యార్థులకు బాక్సులు, బాటిల్స్ ఎంఈఓ పి.నాగరాజు చేతులు మీదుగా అదజేశారు. కార్యక్రమంలో మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రమణరాజు, చంద్రకళ ఐఈఆర్ టీఎస్ ఝాన్సీ, జానకి, అంగనవాడీ వర్కర్లు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం

మొగల్తూరు: ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి అన్నారు. సోమవారం కాళీపట్నం పడమర గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 50 రోజులు పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దార్శనికతకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఉదాహరణ అని అన్నారు. యువతకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించారు. సర్పంచ్ కవురు ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



34 వార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్



ఎంఆర్ నగర్‌లో వసతులపై మహిళలతో మాట్లాడుతున్న గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక 36వ వార్డు ఎంఆర్ నగర్‌లో రూ.16 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, 37వ వార్డు యాదవుల వారి వీధిలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణాలకు, 34 వార్డు పళ్ల వారి వీధిలో రూ.22 లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా చేసుకుని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పట్టణాన్ని అభివృద్ధికి నాలుగున్నరేళ్లల్లో రూ.90 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్టు చెప్పారు. పట్టణంలోని ప్రతి వార్డులోను అభివృద్ధి పనులు చేశామన్నారు. 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. యనమదుర్రు డ్రెయిన్‌పై వంతెనల అప్రోచ్‌ల నిర్మాణానికి రూ.36 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, రానున్న 20 రోజుల్లోగా ఈ పనులకు టెండర్లను పిలవనున్నామని వివరించారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల ఈనెల 12న భీమవరంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన రద్దయిందని చెప్పారు. అయితే ఈ నెల 19న సీఎం జగన్ మోహన్‌రెడ్డి పర్యటన భీమవరంలో జరిగే అవకాశం ఉందని, ఇక్కడ నుంచీ జగనన్న విద్యా దీవెన నిధులను ఆయన మంజూరు చేస్తారని వెల్లడించారు. నాటి పాలకులు పట్టణ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లిబాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, మున్సిపల్ ఎంఈ త్రినాధరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, పార్టీ నాయకులు ఏఎస్ రాజు, కోడె యుగంధర్, చెన్ను చంటి, ముదునూరి సుబ్బరాజు, గొరిపర్తి సత్యనారాయణ, పట్టెం నరసింహారావు, చింతా ప్రసాద్, చింతా వరలక్ష్మి, పళ్ల ఏసుబాబు, కరిమెరక రామచంద్రరావు, గన్నాబత్తుల పూర్ణ, మదిరెడ్డి శ్రీనివాస్, కాకూలపాటి రామకృష్ణ, అడబాల దుర్గారావు, గంధం శివ, ముల్లి నరసింహామూర్తి, వేండ్ర జయరాం, గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు, కొల్లి ప్రసాద్, కొప్పర్తి వీరరాఘవులు, నందమూరి ఆంజనేయులు, పతివాడ రాజేంద్ర, గంటా సుందర్ కుమార్, మెట్టా మురళి, తిరుమాని శ్రీను, తిరుమాని రాంబాబు, కోమటి రాంబాబు, నామన మహేష్, పద్మాలయ రామకృష్ణంరాజు, ముత్యం నాగేశ్వరరావు, మండల నరేంద్ర, పెన్నాడ శ్రీను, తాళ్లపూడి పరమేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా జగన్



ఉండి: యండగండిలో పథకాల బోర్డును ప్రారంభించిన పీవీఎల్



భీమవరం (ప్రకాశం చౌక్) 23 వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ



భీమవరం అర్బన్: తుందుర్రులో సంక్షేమ బోర్డు ప్రారంభం

ఉండి: రాష్ట్రంలో సంక్షేమ పాలనకు చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం ఉండి మండలం యండగండిలో గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద గ్రామంలో ప్రజలు పొందిన సంక్షేమ లబ్ధి వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును పీవీఎల్ ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామంలో 168 మందికి అమ్మఒడి, ప్రతినెలా 350 మందికి పింఛన్, విద్యా కానుక, విద్యా దీవెన, చేయూత, రైతు భరోసా వంటి పథకాల ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతున్నట్టు చెప్పారు. టీడీపీ, జనసేన పార్టీల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. మనకు మంచి చేస్తోన్న జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకునే బాధ్యత మనందరిపైనా ఉందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, గ్రామ అధ్యక్షుడు టమటమల గోపాలకృష్ణమూర్తి, మంతెన రామరాజు, వేగేశ్న వేణు, మధువర్మ, ప్రసంగి, జి.సుందర్ కుమార్, ఆర్‌కే, వెలగపల్లి టోనీ తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక 23వ వార్డులో వార్డు ఇన్‌చార్జి చిగురుపాటి రాజు ఆధ్వర్యంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పార్టీ నాయకులు వార్డులో ర్యాలీ నిర్వహించి వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన సభలో పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరుశాతం అందించారని చెప్పారు. పేదల అభివృద్ధికి కృషి చేసిన జగన్ మళ్లీ రాష్ట్రానికి కావాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ సీఎం జగన్ సహకారంతో భీమవరం పట్టణాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో కందికట్ల ఎడ్వర్డ్, రేవూరి గోగురాజు, నల్లం రాంబాబు, కరీముల్లా బాషా, గంటా సుందర్ కుమార్, ఇంటి సత్యనారాయణ, నందమూరి ఆంజనేయులు, పాలపర్తి జోనా, గుంటి ప్రభు, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకట రమణ, పోతుల జక్రియ, తుళ్లూరి చంటి, పతివాడ రాజేంద్ర, మద్దుల కరుణకుమార్, మానేపల్లి నాగన్న, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కుల, మత, పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం తుందుర్రు గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా అర్హులకు నేరుగా లబ్ధి చేకూరుతోందని చెప్పారు. అన్ని ప్రాంతాలూ, విద్యాలయాలు అభివృద్ధి చెందుతున్నట్టు తెలిపారు. నాలుగున్నరేళ్లలో 99.5 శాతం హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల సిఫారసు చేయాల్సి వచ్చేదని, పెన్షన్, రేషన్, ఇళ్ల స్థలాల పట్టాలు టీడీపీ కార్యకర్తలకే ఇచ్చేవారని ఆరోపించారు. దీంతో 2019లో ప్రజలు చంద్రబాబుకు 23 సీట్లకే పరిమితం చేశారని గుర్తుచేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్, ఉభయ గోదావరి జిల్లా సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ రాష్ట్రాని అభివృద్ధి బాట పట్టిస్తున్న సీఎం జగనన్న, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తోన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు (పెద్దబు) సోడదాసి లలిత కుమారి, మద్దా పోలురాజు, జడ్డు తాతాలు, కొట్టు త్రినాథ్ (నెంబర్-2), కోయ నగేష్ బాబు, చెల్లబోయిన అప్పారావు, జవ్వాది సత్యనారాయణ, మైలాబత్తుల మోజేష్, రాష్ట్ర బోట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు, నామన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామ స్మరణ



ఆకివీడు : ధర్మాపుర అగ్రహారంలోని శివాలయంలో అన్నాభిషేకం



ఆకివీడు : భీమేశ్వరస్వామి



ఉండి : చెన్నమల్లేశ్వరుడు

ఆకివీడు: కార్తీకమాసం ఆఖరి సోమవారం శివాలయాలు తెల్లవారు జాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. హరహరా, శివ శివా అంటూ శివనామ స్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో శివలింగాకారంలో దీపాల్ని వెలిగించారు. తొలుత శివునికి ఆవుపాలు, నెయ్యి, తేనె, పంచామృతాలతో అభిషేకం చేశారు. మాసశివరాత్రి సందర్భంగా అన్నాభిషేకం నిర్వహించారు. లక్ష దళాలతో పూజలు చేశారు. మాదివాడలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో దీపోత్సవాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేశారు. ద్వికోటి దీపాన్ని వెలిగించారు. పరమేశ్వరుడి దయాదాక్షణ్యాలు ప్రజలందరికీ దక్కాలని కోరారు. మాదివాడ దేవస్థానాల చైర్మన్లు గునుకుల కొండయ్య, మోటుపల్లి రాజు, నగర పంచాయతీ చైర్మన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, కేశిరెడ్డి మురళీ, మోరాజ్యోతి, అంబటి రమేష్, వైస్‌చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్‌లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, భక్తులు పాల్గొన్నారు. ధర్మాపుర అగ్రహారం, పిల్లలమర్రి అగ్రహారం, రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయం, అయిభీమవరంలోని అమృతలింగేశ్వరస్వామి ఆలయం, పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కార్తీక దీపోత్సవాలు నిర్వహించారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని శివాలయాలు కార్తీక మాసం ఆఖరి సోమవారం భక్తుల శివనామస్మరణలతో మార్మోగాయి. యనమదుర్రులో పార్వతి సమేత శక్తీశ్వర స్వామివార్లకు పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చనలు, గోక్షీరాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను దేవస్థాన కమిటీ చైర్మన్ పనస కర్ల మురళీ కృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి క్రి శ్రీనివాసరావు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, బద్దా శాంతారామ్ తదితరులు పర్యవేక్షించారు.

దిరుసుమర్రు గ్రామంలో గంగా భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివార్ని దర్శించుకున్నారు. గొల్లవానితిప్ప, చినఅమిరం, రాయలం తదితర గ్రామాల్లోని శివాయలాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఉండిలో కార్తీక అన్నసమారాధన

ఉండి: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వివిధ శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసారు.ఉదయాన్ని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.అలాగే ఉండి శివాలయంలో మహిళా భక్తులు దీపారాధన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వహకులు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు వందలాదిగా తరలివచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

భీమేశ్వరస్వామికి అభిషేకాలు

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక శివక్షేత్రం భీమేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం తెల్లవారి జాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్విరామంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు. పట్టణంలో పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆకివీడు : మల్లేశ్వరరస్వామి ఆలయంలో అఖండ హారతులందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఆకివీడు : మాదివాడ మల్లేశ్వరస్వామి ఆలయంలో శివలింగాకారంలో దీపోత్సవం



భీమవరం అర్బన్ : యనమదుర్రు గ్రామంలో శక్తీశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న దృశ్యం

బాడీబిల్డింగ్ విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

భీమవరం: బాడీబిల్డింగ్ ద్వారా దేహదారుఢ్యంతోపాటు వివిధ రంగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయని, యువకులకు క్రీడా నైపుణ్యం తప్పనిసరని డీసీసీబీ చైర్మన్, యూత్ క్లబ్ అధ్యక్షుడు పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. స్థానిక గోవర్ధన్ ఫిట్‌జోన్ జిమ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి యూత్ క్లబ్‌లో నిర్వహించిన గోదావరి జోన్ బాడీబిల్డింగ్ పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పీవీఎల్ మాట్లాడారు. పోటీల నిర్వాహకుడు ఎస్ గోవర్ధన్ మాట్లాడుతూ 14 విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు, షీల్డ్స్ అందించామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సాసీపీ నాయకుడు గ్రంధి రవితేజ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, కాగిత సురేంద్ర, వేగేశ్న రామరాజు, మురాల రత్నరాజు, షేక్ మొహిదీన్, షేక్ ఖాసీం, మెర్ల ప్రవీణ్, వేగేశ్న రామకృష్ణంరాజు, వాడపల్లి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నరసాపురం: స్థానిక ట్యాక్సీస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి సురేష్, మాలమహానాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర నాయకుడు పెట్టెం ముత్యాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 500 మందికి అన్నదానం చేశారు. సిర్రా రాధాకృష్ణ, తెన్నేటి శేఖర్ పాల్గొన్నారు.

నేడు ఉండిలో వై ఏపీ నీడ్స్ జగన్

ఉండి: స్థానిక మూడో సచివాలయ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎదురుగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

భీమవరం: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) భీమవరం మండలం శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. భీమవరం పొట్టి శ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్లో పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బి.త్రినాథరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.ఆనంద రవి కిరణ్, కోడేటి వరప్రసాద్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పి.రమేష్ కుమార్, పి.మాణిక్యాలరావు, కె.విక్టర్, డి.దుర్గారావు, జి.శ్రీనివాస్, డి.రాజేష్, సీహెచ్ చెన్నకేశ్, ఎం రాజేష్, బి.రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

భీమవరం: తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులను జాతీయ విపత్తుగా ప్రకటించి సాయమందించాలని కోరుతూ ఈనెల 14న స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. తక్షణమే రూ. వెయ్యి కోట్లు విడుదల చేయాలని కోరారు. ధర్నాలో రైతులు, కౌలు రైతులు, రైతుకూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంకా కకకృష్ణమూర్తి, సంధి వసంతరావు, కలిశెట్టి వెంకట్రావు, చెల్లబోయిన రంగారావు, కె.లక్ష్మణరావు, ఎం.సీతారాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ఉండి: ఉండి – గణపవరం రోడ్డులోని పాతపెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి గణపవరం వైపు నుంచి ఉండి వస్తున్న లారీ అదుపుతప్పి కుడి వైపున రోడ్డు పక్కనే ఉన్న కొబ్బరి చెట్టును ఢీ కొట్టింది. దీంతో లారీ డ్రైవర్ కుడి కాలుకు తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు అతనిని 108 వాహనంలో భీమవరం తరలించారు. ఈ ప్రమాదంపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వ్యక్తిని కొట్టిన ముగ్గురిపై కేసు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వ్యక్తి కొట్టిన ముగ్గురిపై ఎస్సై బి.మోహన్‌రావు కేసు నమోదు చేశారు. కొవ్వాడ అన్నవరం గ్రామానికి చెందిన రేవులగడ్డ రత్నంరాజును అదే గ్రామానికి చెందిన చిగురుపాటి ఏసురాజు, చిగురుపాటి యోహాన్, చిగురుపాటి జాన్ మోజేష్‌లు ఆదివారం రాత్రి కొట్టడంతో ఆస్పత్రి పాలయ్యాడని రేవుల గడ్డ రత్నంరాజు ఇచ్చిన ఫిర్యాదు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై పేర్కొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు

పాలకోడేరు: తన విధులకు ఆటంకం కలిగించి, దాడికి యత్నించారంటూ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. పాలకోడేరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఘంటసాల గోపి తన విధుల్లో భాగంగా ఆదివారం రాత్రి శృంగవృక్షం రైల్వే గేటు వద్ద ఉన్న కూల్ డ్రింక్ షాపు, ఫాస్ట్ ఫుడ్ షాపు మూయిస్తుండగా, మరణాని అనిల్ కుమార్, దుండి తేజ అనే ఇద్దరు యువకులు మోటారు సైకిల్‌పై వచ్చి, బూతులు తిడుతూ దాడికి యత్నించి, విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై చెప్పారు.